ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 25.11.2024 సమయం.1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ అంశంపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో ఏర్పడిన గందరగోళం మధ్య సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం వరకు వాయిదా వేశారు.

2. పార్లమెంటు సమావేశాలు నిర్మాణాత్మకమైన చర్చలతో ఫలవంతంగా జరుగుతాయనే ఆశాభావాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యక్తం చేశారు.

3. బీసీల స్థితిగతులపై నేడు , రేపు బహిరంగ విచారణ నిర్వహిస్తున్నామని బీసీ కమీషన్ చైర్మన్ జి. నిరంజన్ ఒక ప్రకటనలో తెలిపారు.

4. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు ఆధ్వర్యాన లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్‌లో ఈరోజు ధర్నా నిర్వహించారు.

**LS - TRIBUTE ADJOURN** :

ఈరోజు ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తొలిరోజు ఉదయం లోక్ సభ ఇటీవల మరణించిన ఇద్దరు ప్రస్తుత సభ్యులకు నివాళి అర్పించి . గంటలకు వాయిదా పడింది 12 నాందేడ్ పార్లమెంట్ సభ్యుడుVasantrao Chavan, పశ్చిమ బెంగాల్ లోని నసీర్ హాట్ స్థానం సభ్యుడు Sheikh Nurul Islam కి సభ శ్రద్ధాంజలి ఘటించింది లోక్ సభ లో స్పీకర్ . Om Birla సంతాప ప్రస్తావన చేశారు, మరో ముగ్గురు మాజీ సభ్యులు M M Lawrence, M Parvathi, Harishchandra Chavanకి కూడా సభ నివాళి అర్పించింది .ప్రముఖ పారిశ్రామిక కంపెనీ అదానీ గ్రూప్ పై వచ్చిన లంచం ఆరోపణల గురించి ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడంతో ఈ ఉదయం సమావేశమైన వెంటనే Rajya Sabha రేపటికి

వాయిదా పడింది  నిముషాలకు సభ సమావేశం 1145  తొలి వాయిదా తర్వాత ఉదయం .

కాగానే సభాధ్యక్షుడుJagdeep Dhankhar సభ సజావుగా నడిచేలా సహకరించాలని సభ్యులకు విజ్ఞప్తి చేసినా గందరగోళం కొనసాగడంతో సభను రేపటికి వాయిదా వేశారు .

.అంతకు ముందు ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా తీర్మానాలను ఛైర్మన్ తిరస్కరించారు

NSD

## PM PARLIAMENT:

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఫలవంతంగా జర గాలని, నిర్మాణాత్మకమైన చర్చలు జరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు పార్లమెంట్ శీతాకాల . సమావేశాల ప్రారంభానికి ముందుఆయన విలేకరులతో ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగం ఆమోదించి 75వ సంవత్సరం ప్రారంభం కావడం తదితర విశేషాల వల్ల ఈసారి పార్లమెంట్ సమావేశాలు ప్రత్యేకత సంతరించుకున్నాయ న్నారు. ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఒక వైభవోపేతమైన మైలురాయిని చేరుకున్నామని ఆయన చెప్పారు.

NSD

**OM BIRLA**

రాజ్యాంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. భారత రాజ్యాంగం వల్లే దేశంలో సామాజిక , ఆర్థిక మార్పులు తీసుకురాగలిగామని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల ప్రారంభం సంర్భంగా ఆయన మాట్లాడారు. అణగారిన వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని పేర్కొన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అన్ని వర్గాల ప్రజలు సమాన ఓటు హక్కు వినియోగించుకోవడానికి కారణం అదేనని కొనియాడారు.

(డెస్క్)

**GOVERNOR**

సికింద్రాబాద్ లో జరుగుతున్న ఇండియన్ ఆర్మీ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. త్రివిధ దళాల అధిపతులు ,

అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివన్నారు. దేశ భద్రత కోసం వారందరూ , ఉక్కు పిడికిలితో అనునిత్యం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. DMDE సంచాలకులు అశ్విని కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి.

(డెస్క్)

**<u>భద్రాద్రి కొత్తగూడెం జిల్లా</u>**

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొత్తగూడెంలో పర్యటిస్తున్నారు. కొత్తగూడెం పట్టణంలోని నందతండా నుండి వికలాంగుల కాలనీ వరకు బీటీ రోడ్డు పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.

PTC

**<u>మంత్రి పొన్నం</u>**

కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలం తాడికల్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ రోజు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మంత్రి పొన్నం రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్ల కొనుగోలు కు క్వింటాలు కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ అన్నారు.

పిటిసి, కరీంనగర్

**<u>డాక్టర్ వెన్నెల గద్దర్</u>**

రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గా గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల గద్దర్ ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని సాంస్కృతిక సారథి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి

కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం కల్పించడంతో పాటు సమాజాన్ని జాగృతం చేయడంలో వెన్నెల సారథ్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కృషి చేయాలని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక ఔనత్యాన్ని ఇనుమడించే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సినీ నటుడు ఆర్, నారాయణ మూర్తి, విమల గద్దర్, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తదితరులు, హాజరయ్యారు.

పిఎస్

**UTHAM KUMAR REDDY**

వచ్చే ఏడాది జనవరి 10 వరకు రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని సాగునీరు, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సూర్యాపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 5 వేల 40 కోట్ల రూపాయల విలువైన 21.73 లక్షల టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాల్లో 2 వేల 760 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. కాళేశ్వరం నుండి సాగునీరు రాకపోయినా 66 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయిందన్నారు.

(పిటీసీ)

**BC COMMISSION**

బీసీల స్థితిగతులపై ఈరోజు, రేపు బహిరంగ విచారణ నిర్వహిస్తున్నామని బీసీ కమీషన్ చైర్మన్ జి. నిరంజన్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ విచారణలో భాగంగా ఈ రోజు కుల

సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు , అసోసియేషన్ లకు తమ వాదన వినిపించే అవకాశం కల్పించామన్నారు. సాయంత్రం 4 గంటల వరకు విచారణ కొనసాగనుందన్నారు. ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యలయం లో జరిగే బహిరంగ విచారణలో అందరు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

(PRESS NOTE)

**MLC KAVITA**

కాగా, బీసీల సమస్యలపై 20 డిమాండ్లతో కూడిన నివేదికను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పార్టీ కల్వకుంట్ల కవిత ఈరోజు కులగణన కమిషనర్ వెంకటేశ్వర రావుకు అందచేసింది. కమిషన్ ను కలిసిన వారిలో బీసీ సంఘాలు , యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులు ఉన్నారు. దాదాపు 35 పేజీల నివేదికలో బీసీ కులాల సమస్యలు , వాటి పరిష్కారానికి సంబంధించి 20 డిమాండ్లను కమీషన్ కు అందచేశామని కల్వకుంట్ల కవిత అనంతరం మీడియాకు తెలిపారు.

(డెస్క్)

**KTR DHARNA**

వికారాబాద్ జిల్లా, లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ దళిత , గిరిజన రైతులు , గ్రామస్థులతో కలసి ధర్నా నిర్వహిస్తోంది. మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాల యం ఎదుట ఉదయం ప్రారంభమైన ధర్నా మధ్యాహ్నం వరకు కొనసాగింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు , మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... లగచర్ల బాధితుల ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో మార్పు రావాలని , ఆయనలో మార్పు వచ్చేవరకూ వదిలి పెట్టమని ఈ సందర్భంగా తారక రామారావు అన్నారు.

(ఢెస్క్)

**SC – GHMC**

GHMC పరిధిలో హౌసింగ్ సొసైటీలకు జరిపిన భూ కేటాయింపులను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రజా ప్రతినిధులు , అధికారులు , జర్నలిస్టుల సంఘాలకు గతంలో ప్రభుత్వాలు భూ కేటాయింపులు చేశాయి. వీటిని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు కాగా , సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. ప్రభుత్వానికి సొసైటీలు చెల్లించిన డబ్బును వెనక్కి ఇవ్వాలని ఆదేశించింది.

(డెస్క్)

**KARTHIKA SOMAVAARAM**

ఈరోజు కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రముఖ శైవక్షేత్రాలన్నీ శివనామంతో మారుమోగుతున్నాయి. తెలంగాణలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి , కాళేశ్వర ముక్తేశ్వర స్వామి , వేములవాడ రాజరాజేశ్వర స్వామి తదితర ఆలయాల్లో కార్తీక సోమవారం రద్దీ కొనసాగుతోంది. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు , అభిషేకాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా భక్తులు గోదావరి , కృష్ణా నదుల్లో పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలు వదిలారు. ప్రముఖ శివాలయాలలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

(డెస్క్)

**T –SAT**

పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు ఉపయోగపడే అంశాలపై జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ పేరుతో T - SAT ప్రసారాలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల పాఠ్యాంశాలపై ఈరోజు నుంచి 5 నెలల పాటు 600ల ఎపిసోడ్ లను ప్రసారం చేయనున్నట్లు T - SAT CEO వేనుగోపాల్ రెడ్డి తెలిపారు. T – SAT నిపుణ ఛానల్ లో మధ్యాహ్నం 12 గంటలకు , విద్యా ఛాలన్ లో రాత్రి 8 గంటలకు ప్రసారం చేయడం జరుగుతుందన్నారు.

(ప్రెస్ నోట్)